క్లుప్తంగా

రామలింగేశ్వర ఆలయ పునఃనిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న రమణమ్మ

ఆమనగల్లు: మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో పునఃనిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ తేరటిపల్లి గోవర్ధన్ కుటుంబ సభ్యులు రూ.1.80 లక్షల విరాళం అందించారు. కొల్కులపల్లి గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బట్టు అనురాధ, ఎంపీటీసీ బట్టు కిషన్‌రెడ్డికి మాజీ సర్పంచ్ గోవర్ధన్ సతీమణి రమణమ్మ, వారి కుమార్తెలు కలిసి రూ.1.80 లక్షలు అందించారు. అలాగే బట్టు రాఘవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు బట్టు మాధవరెడ్డి రూ.లక్ష విరాళం అందించారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



కమిషనర్‌ను సత్కరిస్తున్న నాయకులు

తుర్కయంజాల్: మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీని బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు బుధవారం ఘనంగా సన్మానించారు. అందరిని సమన్వయం చేసుకుంటూ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. వార్డుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, కీర్తన, స్వాతి, భాగ్యమ్మ, బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, నాయకులు పుల్లగుర్రం విజయానంద రెడ్డి, గుండా ధన్‌రాజ్, మోహన్ గుప్తా పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ ఇళ్లు ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు


మంచాల: అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మంచాల మండల తహసీల్దార్ కె.అనితకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రతి గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు నేనావత్ శ్రీనివాస్, నాయకులు మహేశ్వరరావు, నంధకుమార్, రామారావు, పాండు నాయక్ పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడిగా శివసాయి నియామకం



ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడిగా మడుపు శివసాయి రెండోసారి నియమితులయ్యారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన మడుపు శివసాయి గతంలో ఒకదఫా అధ్యక్షుడిగా పని చేశారు. శివసాయిని మరోమారు అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు టీఆర్‌ఎస్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో మరోమారు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, నాయకులకు శివసాయి కృతజ్ఞతలు తెలిపారు .

చదువుతోనే లక్ష్య సాధన



దుస్తులు పంపిణీ చేసిన యాదయ్య తదితరులు

తలకొండపల్లి: చదువుకుంటే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఎంపీటీసీ మాజీ సభ్యుడు దాసరి యాదయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాతాకోటతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అందజేసిన క్రీడాదుస్తులపే యాదయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అలివేలు, జీరానాయక్, లక్ష్మణ్‌నాయక్, సింగివిండో డైరెక్టర్ దేవులానాయక్, నాయకులు.. పాండునాయక్, హెచ్‌ఎం శ్రీలత, సురేష్, తావూర్యానాయక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

28న సర్వసభ్య సమావేశం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈనెల 28న ఎంపీపీ అనిత విజయ్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరకావాలని ఆయన కోరారు.

పల్లె ప్రగతికి సర్కార్ పెద్దపీట

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మంచాల: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండలంలోని ఆగాపల్లి, జాపాల, అస్మత్‌పూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి సాధించాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గత పదిహేను సంవత్సరాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆగాపల్లి నుంచి మంచాల వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు రూ.2.75లక్షలు, ఆగాపల్లిలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు, కాగజ్‌ఘాట్ గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, రూ.10లక్షలతో సీసీ రోడ్డు, జాపాలలో రూ.20లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, రూ.20లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం, అస్మత్‌పూర్ గ్రామంలో రూ.20లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, రూ.20లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో కలిసిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల ఎంపీపీ నర్మధ, జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, మంచాల పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు జంగయ్య, అండాలు, నహీదా బేగం, లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, హరిప్రసాద్, మల్లప్ప, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ తేజ్‌సింగ్, పంచాయతీ రాజ్ డీఈఈ అబ్బాస్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే పేదరిక నిర్మూలన

జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్

మాడ్గుల: విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ అన్నారు. మండలంలోని కలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 215 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకుని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని సూచించారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఉంటే వారికి తమ ట్రస్టు ద్వారా ఉచితంగా ఉన్నత విద్య చదివిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, హనుమాన్ రాథోడ్, గోపాల్, ఉపసర్పంచ్ లాలమ్మ, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, రామలింగం, శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్‌దాస్, ఉపసర్పంచ్ ఎస్‌ఎంసీ చైర్మన్ పాపయ్య, వార్డుసభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టుదలతో ఉన్నత శిఖరాలు..

కడ్తాల్: ప్రతి విద్యార్థి పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తలకొండపల్లి జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్, మక్తమాధారం, రావిచేడ్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా పాఠశాలలకు చెందిన 610 మంది విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచ్ భారతమ్మ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్‌నాయక్, నాయకులు మహేశ్, మాజీ ఎంపీటీసీ రంగయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, నాయకులు రాంచంద్రయ్య, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేసిన వెంకటేశ్

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వప్న

హయత్‌నగర్: మున్సిపాలిటీ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అన్నారు. బుధవారం కుంట్లూర్ 20వ వార్డులో సుమారు రూ.5.5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. మున్సిపాలిటీలోని పాత గ్రామాల్లో చాలాచోట్ల డ్రైనేజీ, రోడ్ల సౌకర్యం లేవని.. ఆయా చోట్ల త్వరలో నిర్మిస్తామని తెలిపారు. వేసవికాలం సమీపిస్తుండటంతో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని.. దీనిపై త్వరలోనే అధికారులతో చర్చిస్తామని ఆమె పేర్కొన్నారు. స్థానిక కౌన్సిలర్ జోర్కగీతా శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కమిషనర్ సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ ఓరుగంటి సుజాతా కిషన్‌గౌడ్, డీఈఈ అశోక్‌కుమార్, నాయకులు చామ విజయ్‌శేఖర్‌రెడ్డి, చెవుల చిరంజీవి, కొండల్‌గౌడ్, జోర్క రవి, పావని, పెద్దింటి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పన్నులతోనే అభివృద్ధి

మున్సిపల్ కమిషనర్ సాబేర్‌అలీ

తుర్కయంజాల్: ప్రతి ఒక్కరు సకాలంలో పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సాబేర్‌అలీ అన్నారు. బుధవారం కేబీ స్కూల్ యాజమాన్యం రూ.3,32,131 పన్నును చెక్కు రూపంలో మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. 100 శాతం పన్నుల వసూళ్ల టార్గెట్‌ను పూర్తిచేస్తామన్నారు. ఆర్‌ఐలు పి.చంద్రశేఖర్, నగేష్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

దళారుల మాటలు నమ్మొద్దు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి

హయత్‌నగర్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూర్ పాపయ్యగూడలో గుడిసెలు వేసుకుంటున్న పేద ప్రజల నుంచి కొందరు దళారులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని, వారిపట్ల అప్రమత్తగా ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ... గుడిసెలకు పట్టాలు ఇప్పిస్తామని, కొందరు దళారులు వసూళ్లకు పాల్పడుతున్నారని.. సీపీఐ పార్టీ నుంచి ఎవరూ డబ్బులు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. పేదల వద్ద ఎవరైనా వసూళ్లకు పాల్పడితే తమ దృష్టికి గాని, పోలీసుల దృష్టికి గాని తేవాలని వారు తెలిపారు. భూదాన బోర్డు మాజీ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి అనుచరులు కొంతమంది పాత తేదీల్లో పట్టాలు ఇచ్చినట్లు నకిలీ ప్రొసీడింగ్ పత్రాలు సృష్టించి పేద ప్రజలను మభ్యపెట్టి భూదందా చేస్తున్నారని వారు ఆరోపించారు. పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు.

బొక్కల కంపెనీని మూసేయిస్తా

బీఆర్‌ఎస్ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



దివ్యాంగుడితో మాట్లాడుతున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

యాచారం: కొత్తపల్లి, తక్కళ్లపల్లి గ్రామాల ప్రజలకు దుర్వాసనతో ఇబ్బందులు కలిగిస్తున్న బొక్కల కంపెనీని మూసేయించేందుకు కృషిచేస్తానని బీఆర్‌ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రగతి నివేదన పాదయాత్ర నాలుగో రోజు బుధవారం కొత్తపల్లి, కిషన్‌పల్లి గ్రామాల్లో సాగింది. కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ఎండీ హబీబుద్దీన్, ఎంపీటీసీ సభ్యురాలు సుమతమ్మతో కలిసి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. అనంతరం గ్రామంలో దళిత బంధు యూనిట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌గౌడ్, భాషా, యాచారం పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తలారి మల్లేష్, శంకర్‌నాయర్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: రెవెన్యూ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ జ్యోతి

ఓటరుగా నమోదు చేసుకోవాలి

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు, నేతలు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్ కార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేయించుకోవాలన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



యాచారం: ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ సుకన్య, నేతలు



కడ్తాల్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మాడ్గుల: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, యువకులు

పోలీసు సిబ్బందికి సేవా పతకాలు

ఆమనగల్లు: ఆమనగల్లు పోలీసు సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఏడుగురు ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుల్‌లు, కానిస్టేబుల్‌లు సేవా పతకాలు అందుకున్నారు. సత్ప్రవర్తనతో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు పోలీసులకు ప్రభుత్వం పతకాలు అందించింది. ఆమనగల్లు పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్‌ఐలు నిరంజన్, యాదయ్య, కానిస్టేబుల్ పర్వతాలు, కడ్తాల పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ గోపాల్, తలకొండపల్లి పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్‌ఐ నర్సింహులుశెట్టి, హెడ్‌కానిస్టేబుల్‌లు రవీందర్, విఠలయ్యగౌడ్ సేవా పతకాలకు ఎంపికయ్యారు. సైబరాబాద్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీసు కమిషనర్ స్టీఫెన్‌రవీంద్ర పోలీసులకు బుధవారం సేవా పతకాలు అందించారు. ఆమనగల్లు సీఐ జాల ఉపేందర్, ఎస్‌ఐ సుందరయ్య, హరీశంకర్, వెంకటేశ్ వారిని అభినందించారు.

పశు వైద్యశిబిరం విజయవంతం



రైతులకు మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఆమనగల్లు: ఆమనగల్లు మండల పరిధిలోని శంకర కొండతండాలో బుధవారం నిర్వహించిన పశువైద్య శిబిరానికి రైతుల నుంచి విశేష స్పందన కనిపించింది. శిబిరాన్ని ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్ ప్రారంభించారు. శిబిరంలో మండల పశువైద్యాధికారి డా.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో 63 పశువులకు చికిత్స నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు పశుపోషణ, పునరుత్పత్తి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లచ్చి, ఉపసర్పంచ్ ప్రశాంత్‌నాయక్, స్థానిక నాయకులు పత్యానాయక్, విజయ్, పశువైద్యశాఖ సిబ్బంది మల్లీశ్వరిదేవి, పాలాక్ష, శివలింగం, రమేశ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లిలో..

మంచాల: మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. 53 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. పాడిరైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద మూర్తి, పశు వైద్యులు డాక్టర్ సుధారెడ్డి, సురేందర్, నాగమణి పశువైద్య సిబ్బంది రాంచందర్, శ్రీశైలం, శివరాజ్, పశుమిత్ర బచ్చమ్మ, గోపాలమిత్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటివెలుగు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మంగళపల్లిలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం డా.మంజులాదేవి ఆధ్వర్యంలో 157 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వెస్ ఎంపీపీ అనంతరెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, డా.పరీక్షిత్, సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

122 మందికి పరీక్షలు

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధన కంటి వైద్య శిబిరంలో బుధవారం 122 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు సైదమ్మ, రామకృష్ణ, హెచ్‌ఏ మల్లయ్య, మాధవి, స్వాతి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

యాచారం: కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు రాజ్యలక్ష్మి, ప్రియాంక పేర్కొన్నారు. యాచారం, చింతుల్ల గ్రామాల్లో బుధవారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరాలను వారు పరిశీలించారు. కంటి వెలుగు పథకం సూపర్‌వైజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



యాచారం: కంటి పరీక్ష కేంద్రంలో సిబ్బంది

రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించుతాం

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్



ట్రాక్టర్ ర్యాలీలో మాట్లాడుతున్న సాగర్

ఇబ్రహీంపట్నం రూరల్: రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని రైతుసంఘాల నేతలు స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నంలో బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం చౌరస్తా నుంచి బొంగ్లూర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యుత్ సవరణ బిల్లు, నల్లచట్టాలను దొంగదారిన ఆమోదించేందుకు కేంద్ర చూస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పద్మ, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్, మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు జంగయ్య, మండల కార్యదర్శి ముసలయ్య, జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నర్సింహ, డ్యాన్స్ మాస్టర్ రాకేష్, వ్యకాస జిల్లా కార్యదర్శి జగన్, కేవీపీఎస్ అధ్యక్ష కార్యదర్శులు సామేల్, ప్రకాష్ కారత్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్, నాయకులు పాల్గొన్నారు .

అట్టహాసంగా బ్రహ్మోత్సవాలు

కడ్తాల్: కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు వింజమూరు రామానుజన్ చార్యులు, ఆదిత్యాచార్యులు పాల్గొన్నారు.

30న భూమిపూజ

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవునిపడకల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ముఖద్వారానికి ఈనెల 30న శంకుస్థాపన, భూమిపూజ కార్యాక్రమాలు నిర్వహిస్తామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. కడ్తాల్–శ్రీశైలం ప్రధాన రహదారిలో వెంకటాపూర్ వద్ద ముఖద్వారాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. పడకల్‌కు చెందిన ప్రభాకర్‌రెడ్డి ముఖద్వారాన్ని నిర్మించుటకు స్వచ్ఛందంగా ముందుకొచ్చారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకాగలరని కోరారు.



కడ్తాల్: ప్రత్యేక అలంకరణలో వేణుగోపాలస్వామి

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన చెన్నమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోల రాఘవేందర్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.8 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబంలోని చిన్నారిని ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తానని హామీ ఇచ్చారు. ర్డు సభ్యులు, నాయకులు మల్లయ్య, భిక్షపతి, జంగయ్య, శ్రీకాంత్, రమేశ్, శేఖర్, పాండు, రాజు, సత్యం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మాసనోళ్ల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. తక్షణసాయంగా బాధిత కుటుంబానికి ఫౌండేషన్ తరఫున రూ.5 వేలను, ఫౌండేషన్ సభ్యులు ద్వార అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు యాదగిరి, రాఘవేందర్, శివలింగం, వార్డుసభ్యులు మల్లయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్‌కు చెందిన గుమ్మకొండ లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందింది. ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్, సర్పంచ్ కిష్టమ్మ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.4000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రంగారెడ్డి, కుమార్, వెంకటయ్య, పర్వతాలు, రమేష్, యాదయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..

తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లికి చెందిన లక్ష్మమ్మ (67) అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. పీఏసీఎస్ చైర్మన్, గట్ల కేశవరెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్, సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు కేశవరెడ్డి రూ.2000, ఎల్లమ్మ రూ.2000, జెడ్పీటీసీ రూ.3000 ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో ఇమ్రాన్, ఉప సర్పంచ్ మణికంత, సురేందర్‌రెడ్డి, రాములు, రమేష్, చంద్రయ్య, అంజి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

నిరుపేద కుటుంబానికి చేయూత..

ఇబ్రహీంపట్నం రూరల్: నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బన్నీ వెంకటేష్ కుటుంబానికి బుధవారం రూ.7100 ఆర్థిక సహాయం అందించారు. నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బీరప్ప, కృష్ణ, పాండు, షెన్నాలు, సిద్ధు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ

మంచాల: మండల పరిధిలోని బండలేమూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం దాత వట్టి యాదయ్య షూ(బూట్లు) పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తమవంతు సహకారం ఉంటుందన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతలు ముందుకు రావాలన్నారు. దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు పట్టుదలతో మంచి మార్కులు సాధించాలన్నారు. గ్రామస్తులు కూడా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, ఎంపీటీసీ సభ్యుడు మధుసూధన్‌రెడ్డి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.